క్షతగాత్రులకు పరామర్శ.. సరుకులు అందజేత

అల్విన్‌కాలనీ: బీరంగూడలోని ఓ దుస్తుల దుకాణంలో పనికి వెళ్లి లిఫ్ట్ ప్రమాదానికి గురైన వారిని కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ మంగళవారం పరామర్శించారు. క్షతగాత్రులు తొమ్మిది మంది మహిళలకు నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లిఫ్ట్ ప్రమాదానికి గురైన వారంతా పేద కుంంబాలకు చెందిన వారని, వారికి అన్ని విధాలా సాయం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజీగౌడ్, మల్లేష్, షౌకత్ అలీ మున్నా, వాలి నాగేశ్వరరావు, గౌస్, చంద్రిక, రాజ్యలక్ష్మి, సౌందర్య, అరుణ, కృష్ణవేణి, రమాదేవి, పుట్టందేవి, బి. సుజాత, నిక్కత్ ఫాతిమా, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమానాస్పద స్థితిలో ఆటోడ్రైవర్ మృతి



కేపీహెచ్‌బీకాలనీ: అనుమానాస్పదస్థితిలో ఆటోడ్రైవర్ మృతి చెందిన సంఘటన కేపీహెచ్‌బీ కాలనీ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. హిట్ అండ్ రన్ కేసుగా పోలీసులు భావిస్తున్నారు. భీమన్న అనే ఆటోడ్రైవర్ మంగళవారం తెల్లవారుజామున 3.15 గంటల సమయంలో తన ఆటో (టీఎస్ 34టీ 7370)లో కూకట్‌పల్లి వైపు నుంచి వస్తూ మెట్రో పిల్లర్ నంబర్ 732 వద్ద యూటర్న్ తీసుకుంటున్నాడు. అదే సమయంలో జేఎన్‌టీయూ వైపు నుంచి వచ్చిన గుర్తు తెలియని వాహనం ఢీకొట్టి వెళ్లిపోయింది. అదే సమయంలో ఆ మార్గంలో వెళ్లేవారు ఆటోను లేపగా, భీమన్న తన ఆటోను నెట్టుకుంటూ రోడ్డు పక్కకు వచ్చి ఆటోలో కూర్చున్నాడు. ఆసుపత్రికి వెళ్లకుండా ఆటోలోనే కూర్చొన్న భీమన్న అంతర్గత గాయాల కారణంగా అక్కడే మృతి చెందాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సన్మానించిన ఎమ్మెల్యే

కూకట్‌పల్లి: కూకట్‌పల్లికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజికవేత్త కుర్మయ్యగారి కొండల్‌రావు జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.



పనుల్లో అలసత్వం ఎందుకు?

- అధికారులపై ఎమ్మెల్యే కృష్ణారావు ఆగ్రహం
- అధికారులు, కార్పొరేటర్‌లతో సమీక్ష



సమీక్షలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్‌పల్లి: నియోజకవర్గంలోని నాలాలు, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి కోసం గతంలో 103 కోట్లు నిధులు కేటాయించామని, కానీ పనుల్లో ఎందుకు అలసత్వం చూపుతున్నారని అధికారులపై ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఇంజనీరింగ్, వాటర్‌వర్క్స్, ఎస్ఎన్‌డీపీ, జీహెచ్‌ఎంసీ, హెచ్‌ఎండీఏ అధికారులతో నియోజకవర్గంలోని సమస్యలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. రామారావు నగర్ నాలా అభివృద్ధి విషయంలో, భరత్‌నగర్ వద్ద నాలా నిర్మాణంలో, మైసమ్మ చెరువు నుంచి పనులు చేపట్టకపోవడంపై అధికారులను ప్రశ్నించారు. ఫతేనగర్‌లోని దీన్‌దయాల్ నగర్, జింకలవాడ నాలా అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలని, కేపీహెచ్‌బీ డివిజన్ కల్వరి టెంపుల్ వద్ద పైప్‌లైన్ నిర్మాణం, డ్రైనేజీ అభివృద్ధి కోసం కూడా నిధులు కేటాయించినా పనుల్లో అలసత్వం వహిస్తున్నారని ఎమ్మెల్యే విస్మయం వ్యక్తం చేశారు. కేపీహెచ్‌బీ డివిజన్‌లో పెరుగుతున్న హాస్టల్స్ వల్ల ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎక్కడైనా నిధులకు ఇబ్బంది ఉంటే తనకు తెలియజేయాలని, నిధులు విడుదలైనా కూడా పనులు చేపట్టకపోవడంపై ఎమ్మెల్యే అసంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో కార్యక్రమంలో కార్పొరేటర్‌లు నరసింహ యాదవ్, రవీందర్ రెడ్డి, సబిహా బేగం, శ్రీనివాసరావు, శిరీష, మాజీ కార్పొరేటర్ శ్రావణ్‌కుమార్, బాబూరావు పాల్గొన్నారు.

పార్కు స్థలాన్ని సంరక్షించిన హైడ్రా



ఫెన్సింగ్ వేయిస్తున్న హైడ్రా అధికారులు

మూసాపేట: బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని ఆంజనేయ నగర్, రోడ్డు నంబర్ 9లోని ఖాళీ స్థలం వివాదాన్ని హైడ్రా అధికారులు పరిష్కరించారు. మంగళవారం ఉద్రిక్తతల మధ్య పోలీస్ బందోబస్తుతో స్థలాన్ని చదును చేసి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేశారు. పబ్లిక్ నోటీసును హైడ్రా అధికారులు ఏర్పాటు చేశారు. ఆంజనేయనగర్ రోడ్డు నంబర్ 9లోని సర్వే నంబర్ 1011/5, 6, 7ఎ, 8,9,11గల నంబర్‌లలో 2200 గజాల స్థలాన్ని హుడా లే అవుట్‌లో పార్కుకు స్థలం ఉంది. గత సంవత్సరం పార్కు అభివృద్ధి కోసం సుమారు రూ.50 లక్షల నిధులు మంజూరు చేసి పనులు చేసేందుకు వెళ్లగా.. ఓ వర్గానికి చెందిన వారు అడ్డుకున్నారు. ఓ వర్గానికి చెందిన వారు అక్కడ జెండాను ఏర్పాటు చేశారు. అప్పటి నుంచి ఈ స్థలం వివాదంలో ఉన్నది. సోమవారం ఆంజనేయనగర్ కాలనీ వాసులు ప్రజావాణిలో హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. కాలనీ లే అవుట్ ప్రకారం పార్కును అభివృద్ధి చేసి కబ్జాదారుల నుంచి విడిపించాలని స్థానికులు కోరారు. మంగళవారం ఉదయం హైడ్రా అధికారులు, పోలీస్ బందోబస్తుతో జెండాను తొలగించటంతో ఉద్రిక్తత చోటు చేసుకుంది. తిరిగి జెండాను ఏర్పాటు చేయటానికి ఓ వర్గం వారు పెద్ద ఎత్తున గుమికూడటంతో పోలీసులు వారిని చెదరగొట్టారు. నాలుగు పోలీస్‌స్టేషన్‌ల పోలీస్ సిబ్బంది బందోబస్తు మధ్య అక్కడ ఉన్న పార్కు స్థలాన్ని జేసీబీతో చదును చేసి ఫెన్సింగ్ వేశారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి



సమస్యలు తెలుసుకుంటున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

అల్విన్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్ భాగ్యనగర్ ఫేజ్ 1 కాలనీలో పలు సమస్యలు, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో కలిసి కాలనీలో మంగళవారం కార్పొరేటర్ నార్నే శ్రీనివాసరావు పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు కృషి చేయాలని సూచించారు. ఏ చిన్న సమస్య అయినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానన్నారు. మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తామన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ వివిధ విభాల అధికారులు మహదేవ్, వెంకట రమణ, సుధాకర్, నరేష్, దాసు, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

ఎంవోయూ కోర్సులకు కౌన్సిలింగ్

బాలానగర్: జేఎన్‌టీయూహెచ్, జర్మనీ దేశంలోని వర్సిటీలలో ఎంవోయూ కోర్సులకు మంగళవారం కౌన్సిలింగ్ నిర్వహించారు. అయిదున్నరేళ్ల ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ కోర్సు, బ్యాచ్‌లర్స్ అండ్ మాస్టర్స్ ఇన్ ప్రొఫెషనల్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ కోర్సు, రెండేళ్ల డబుల్ డిగ్రీ మాస్టర్ ఆఫ్ సైన్స్ (డీడీఎంఎస్) ప్రోగ్రాం ఇన్ రెన్యూవబుల్ ఎనర్జీ అండ్ ఎనర్జీ ఎఫీషియెన్సీ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోర్సులో కౌన్సిలింగ్ నిర్వహించినట్లు జేఎన్‌టీయూహెచ్ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ డా. బి. బాలు నాయక్ తెలిపారు. మిగిలిన సీట్లకు ఆగస్టు రెండవ వారంలో స్పాట్ అడ్మిషన్స్ నిర్వహించనున్నట్లుగా తెలిపారు.

మ్యాన్‌హోళ్లకు మరమ్మతులు చేయాలి



తాగునీటిలో వచ్చిన మురుగునీటిని బాటిళ్లలో చూపుతున్న మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఏజాజ్

ఓల్డ్ బోయిన్‌పల్లి: ఓల్డ్ బోయిన్‌పల్లి డివిజన్‌లోని ఆయా ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయని, అయినా అధికారులు పట్టించుకోవడంలేదని బీఆర్ఎస్ నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షుడు సయ్యద్ ఏజాజ్ అన్నారు. సోమవారం నాయకులతో కలిసి ముస్లిం బస్తీ, విఠల్ ఎన్‌క్లేవ్, అబ్రహార్‌నగర్, హస్మత్‌పేట్ షేర్‌గల్లీ, చెరువు కట్ట కింద ఉన్న బస్తీలలో పర్యటించారు. మ్యాన్‌హోల్స్ పొంగిపొర్లుతున్నాయని, మంచినీటిలో మురుగు నీరు సరఫరా అవుతుందని కాలనీల ప్రజలు వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. వాటర్ వర్క్స్ మేనేజర్ దృష్టికి సమస్యను తీసుకెళ్లినా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. కొన్ని ప్రాంతాల్లో మంచినీటి పైపులైన్లు చిన్నవిగా ఉండటం కూడా డ్రైనేజీల లీకేజీలకు కారణమం అవుతున్నాయని, తక్షణమే అధికారులు స్పందించి డ్రైనేజీ వ్యవస్థను మెరుగు పర్చాలని కోరారు.

జిల్లా స్థాయి యోగాసన ఎంపిక పోటీలు విజయవంతం



కూకట్‌పల్లి: జిల్లా యోగా అసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి యోగాసన ఎంపిక పోటీలు మంగళవారం నిర్వహించారు. ఈ పోటీలు ఫిరోజ్‌గూడ, బాలానగర్‌లోని సదాశివ హైస్కూల్ ప్రాంగణంలో జరిగాయి. వివిధ యోగా విభాగాల్లో అథ్లెట్లు పాల్గొని తమ ప్రతిభ చూపారు. ఈ పోటీల్లో ఉత్తమంగా ప్రదర్శించి అథ్లెట్లు రాష్ట్ర స్థాయికి ఎంపికయ్యారు. కార్యక్రమానికి తెలంగాణ యోగాసన స్పోర్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నందనం కృపాకర్, సోమశేఖర్, సూర్యప్రకాష్, పూర్ణ సాయిలు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. నిశ్విత, పూర్ణనాథ్, జి. వర్ష, కె. విజయ్‌కుమార్, రాణి అమ్మ, బి.లక్ష్మి, ఎం. వెంకటేశ్వరమ్మ, ఆర్. జనార్ధన్, పి. రాణి, ప్రమోదిని, జి. శ్రీనిధి రెడ్డి, ఉమారాణి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. రాష్ట్ర స్థాయి యోగాసన పోటీలు 7, 8 తేదిల్లో ఆదిలాబాద్‌లో జరుగుతాయని నిర్వాహకులు తెలిపారు.

పీఏసీ చైర్మన్‌పై ఆరోపణలు సరికాదు

కూకట్‌పల్లి: పది నెలల క్రితం మంజూరైన రోడ్ల మరమ్మతులను పీఏసీ చైర్మన్ గాంధీ ముందుకు సాగనివ్వడం లేదని కార్పొరేటర్ జీహెచ్‌ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేయటం సరికాదని వివేకానంద నగర్ డివిజన్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు నాయినేని చంద్రకాంతరావు అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి పనులతో ప్రజల్లో ముందుకెళ్లాలి తప్ప అసత్య ప్రచారాలతో రాజకీయం చేయటం సరికాదన్నారు. అనేక కారణాల వల్ల రోడ్డు మరమ్మతు పనులు ప్రారంభం కాలేదని, త్వరలోనే పనులను పూర్తి చేస్తామని ఆయన తెలిపారు.

ఘనంగా నాగులపంచమి



భరత్‌నగర్ కాలనీలోని హరిహర క్షేత్రంలో పుట్టలో పాలు పోస్తున్న భక్తులు



ఆలయానికి తరలి వచ్చిన భక్తులు

పాలు పోసి, పూజలు చేసిన భక్తులు

నాగుల పంచమి సందర్భంగా నియోజకవర్గంలోని ఆయా ఆలయాల్లో భక్తులు పూజలు నిర్వహించారు. పుట్టలో పాలు పోశారు. అమ్మవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించారు. తొలి శ్రావణ మంగళవారం నాగుల పంచమి సందర్భంగా మహిళలు పెద్ద ఎత్తున ఆలయాలకు చేరుకోవడంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్నాయి. వివిధ చోట్ల అన్నదానం చేశారు.

– కూకట్‌పల్లి/ఓల్డ్ బోయిన్‌పల్లి/ మూసాపేట



బాలాజీనగర్‌లోని సుబ్రహ్మణ్య, నాగదేవతలకు..



మల్లికార్జుననగర్‌లోని నల్లపోచమ్మ ఆలయంలో..